
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★
బుధవారం 8 అక్టోబరు 2025

డీఈవోపై వచ్చిన ఫిర్యాదులపై వరంగల్ ఆర్‌జేడీ విచారణ


విచారణ జరుపుతున్న ఆర్‌జేడీ సత్యనారాయణ రెడ్డి

పెద్దపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖాధికారిపై వచ్చిన వివిధ ఆరోపణలపై రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ ఆర్‌జేడీ సత్యనారాయణ రెడ్డి పెద్దపల్లిలో విచారణ చేపట్టారు. డీఈవో మాధవి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, విధుల్లో నిర్లక్ష్యం వహించి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని బీజేపీ నాయకులు అమరగాని ప్రదీప్‌కుమార్ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, విచారణకు వరంగల్ ఆర్‌జేడీని ఆదేశించారు. ఆయన పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిర్యాదుదారుడైన అమరగాని ప్రదీప్‌కుమార్‌ను విచారించారు. ఆరోపణలకు సంబంధించి ఆధారాలు తీసుకున్నారు. ఈ విషయమై ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ డీఈవోపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్‌జేడీకి ఆధారాలు సమర్పించినట్లు పేర్కొన్నారు. డీఈవో పరిధిలో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఫిర్యాదులు చేస్తే వారిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆర్జేడీకి వివరించినట్లు ప్రదీప్ తెలిపారు.

లెక్క తప్పితే వేటే..!

నిబంధనల మేరకే ఎన్నికల ఖర్చు ఉండాలి

- జడ్పీటీసీ అభ్యర్థికి రూ.4 లక్షలు
- ఎంపీటీసీ అభ్యర్థికి రూ.1.30 లక్షలు
- సర్పంచ్ అభ్యర్థికి రూ.1.5 నుంచి 2.5 లక్షల వరకు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికల సంఘం విధించిన నిబంధనలను అనుసరించే అభ్యర్థులు ఖర్చు చేయాలని, పరిమితికి మించి ఖర్చు పెడితే వేటు వేయాల్సి వస్తుందని ఎన్నికల అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి మండల, జిల్లా పరిషత్ ఎన్ని కలను రెండు విడతల్లో, ఈ నెల 17 నుంచి గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9 విడుదల చేసింది. జీవోను సవాల్ చేస్తూ రెడ్డి జాగృతి సంఘం నాయకుడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా బుధవారం కోర్టు తీర్పును వెలువరించనున్నది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుకూలంగా తీర్పు వస్తే మరుసటి రోజు నుంచే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నది. లేదంటే మళ్లీ రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టాల్సి ఉంటుంది. ఈ అంశంపై కోర్టు తీర్పు ఎలా ఉన్నా జిల్లా అధికార యంత్రాంగం ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. జిల్లాలో 13 జడ్పీటీసీ స్థానాలు, 137 ఎంపీటీసీ స్థానాలు, 263 సర్పంచ్ స్థానాలు, 2,432 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆయా పదవులకు పోటీ చేసేందుకు అభ్యర్థుల అర్హతలు, ఎన్నికల సందర్భంగా విధించిన కోడ్ ఉల్లంఘించ రాదని, అభ్యర్థులు ఎంత వరకు ఖర్చు చేయాలి, ఎప్పటికప్పుడు ఖర్చు వివరాలను సమర్పించాలని, తదితర అంశాలపై ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించి ఎన్నికల నియమావళి, ఎన్నికల ఖర్చు, తదితర అంశాల గురించి అధికారులు వివరించారు.



జడ్పీటీసీ అభ్యర్థికి రూ.4 లక్షలు

ఎన్నికల సంఘం విధించిన నిబంధనల ప్రకారం జడ్పీటీసీ అభ్యర్థి 4 లక్షల రూపాయలు మించి ఖర్చు చేయరాదు. ఎంపీటీసీ అభ్యర్థి లక్షా 30 వేల రూపాయలు ఖర్చు చేయరాదని పేర్కొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ స్థానానికి పోటీ చేసే అభ్యర్థి గ్రామ జనాభా 5 వేల లోపు జనాభా ఉంటే లక్షా 50 వేలు, వార్డు సభ్యుడికి పోటీ చేసే అభ్యర్థి రూ.30 వేలు, 5 వేల జనాభా దాటితే 2 లక్షల 50 వేలు, వార్డు సభ్యుడు అభ్యర్థి 50 వేల రూపాయలకు మించకుండా ఖర్చు చేయాల్సి ఉంటుంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపునకు రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చును కూడా అభ్యర్థుల ఖాతాల్లోనే జమ చేస్తారు. అభ్యర్థుల ఖర్చుపై ఎప్పటికప్పుడు

(మిగతా 8వ పేజీలో)

నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడాలి


మంత్రులు జూపల్లి, అడ్లూరితో ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కోరారు. మంగళవారం మంత్రులు కుమరంభీం జిల్లా పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు స్వగృహంలో కొద్ది సేపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం, స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు పలు అంశాలపై చర్చించారు. మంత్రులకు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ రాష్ట్ర యువజన కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు అర్శనపెల్లి వెంకటేశ్వర్ రావు, గొల్లె భూమేష్, బాలసాని పర్శరాములు గౌడ్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి


వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు

పెద్దపల్లి కల్చరల్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. మంగళవారం మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని కలెక్టరేట్‌లో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి రామాయణాన్ని అందించారని, ఈ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని ఆయన పేర్కొన్నారు. ఆదర్శంగా ఎలా ఉండాలో రామాయణం ద్వారా నేర్చుకోవచ్చన్నారు. మానవ సంబంధాలు, లక్షణాలు, విలువలను మహాకవి చక్కగా రామాయణంలో పొందుపర్చారని తెలిపారు. ప్రపంచంలో మన ధర్మాన్ని పలువురు ఆచరిస్తున్నారని అన్నారు. వాల్మీకి కవి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. జడ్పీ సీఈఓ నరేందర్, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి వాణిశ్రీ

పెద్దపల్లి టౌన్/సుల్తానాబాద్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులపై వైద్యారోగ్య శాఖ సిబ్బందితోపాటు ఆశా వర్కర్లు అప్రమత్తంగా ఉండాలని, నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి వాణిశ్రీ తెలిపారు. మంగళవారం రాగినేడు, గర్రెపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఆశ వర్కర్లు కనీసం 30 గృహాలు సందర్శించాలన్నారు. దోమ లార్వా పెరుగుదల, నిల్వ గుర్తించాలన్నారు. నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలని, జ్వరాల సర్వే నిర్వహించాలన్నారు. గర్భిణీలకు మూడు నెలల లోపు నమోదు చేయాలని, వారికి మొదటి రెండు పరీక్షలు ఆరోగ్య కేంద్రాలలో, మిగిలిన 3, 4వ పరీక్షలు కమ్యూనిటీ, ప్రసూతి ఆసుపత్రుల్లో చేయించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం అయ్యేందుకు ప్రోత్సహించాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులను మందులు సక్రమంగా వాడేలా చూడాలన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫెర్ చేయాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు రాజమౌళి, శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, వైద్యాధికారులు శ్రవణ్ కుమార్, ఉదయ్, ఆశ నోడల్ సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

వీ-హబ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

పెద్దపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వీ- హబ్ నిర్మాణం ఈనెల 12వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. మంగళవారం ఆయన రంగంపల్లిలో నిర్మాణంలో ఉన్న వీ-హబ్ నిర్మాణ పనులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా వ్యాపార అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధి, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు వీ-హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు త్వరలో ప్రారంభిస్తామన్నారు. వీ-హబ్ పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఈనెల 12 నాటికి గ్రామీణ అభివృద్ధి శాఖకు అప్పగించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట డీఆర్డీఓ ఎం కాళిందిని, సంబంధిత అధికారులు ఉన్నారు.

నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణకు మండలాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ఎంపీడీఓ కార్యాలయాల ఆవరణలో అవసరమైన కౌంటర్లు ఏర్పాటు చేసి ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై శిక్షణ అందించాలన్నారు. మండలాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి అందిస్తామన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్


ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష

ద్వారా ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు పోటీ చేసే అభ్యర్థులకు ఇవ్వాలన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ర్యాలీ, ప్రచారాలకు అనుమతి లేవని, అభ్యర్థితోపాటు 10 మందిని మాత్రమే అనుమతించాలన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారానికి అనుమతి మంజూరు చేయాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్‌లో సమావేశాలు ర్యాలీల నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు మద్యం తరలిస్తే సీజ్ చేస్తున్నామని అన్నారు. ఎన్నికల ఓట్ల కోసం కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా చూడాలన్నారు. అధికారులు ఎన్నికల విధులను నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. జడ్పీ సీఈఓ నరేందర్, డీపీఓ వీర బుచ్చయ్య, పెద్దపల్లి ఆర్‌డీఓ బి గంగయ్య, పాల్గొన్నారు.

రాజాపూర్ గ్రామాన్ని సందర్శించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్


రాజాపూర్ గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్‌డిసి

రామగిరి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజాపూర్ గ్రామానికి సంబంధించిన గృహాల నష్టపరిహారం విషయంపై మంగళవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు సింగరేణి ఎస్టేట్, రెవెన్యూ అధికారులు గ్రామంలో పర్యటించారు. సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసిపి-2 విస్తరణ పనుల్లో భాగంగా గ్రామానికి చెందిన సర్వే నంబరు 206లో గల 88.20 ఎకరాల భూములకు సింగరేణి అవార్డు చేసుకొంది. అదే సర్వే నంబరులో గల 64గృహాలకు నష్టపరిహారం చెల్లింపు లేకుండా అవార్డు పాస్ చేసుకుంది. గృహాలను కూల్చివేస్తామంటూ సింగరేణి అధికారులు హెచ్చరికలు జారీ చేయడంతో నష్టపరిహారం చెల్లించకుండా గృహాల కూల్చివేతపై గ్రామస్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ నిమిత్తం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో పాటు సింగరేణి ఏస్టేట్ అధికారి అయిలయ్య, తహసీల్దార్ సుమన్, ఉండగా గృహాలకు సంబంధించి ఆర్‌ఐ రవి శంకర్, సర్వేయర్ రాధిక జాయింట్ సర్వేను చేపట్టారు. రాజాపూర్ గ్రామస్థులు పలు సమస్యలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు దృష్టికి తీసికెళ్ళారు.

మత్తుపదార్థాల వాడకం ఫ్యాషన్‌గా మారుతోంది

- జేఎన్టీయూ ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్

రామగిరి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల సేవనం తొలుత ఫ్యాషన్‌గా మారి అనంతరం వ్యసనంగా మారుతుందని జేఎన్టీయూ కళాశాల ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్, మంథని సీఐ రాజు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నశముక్త భారత్, బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని లక్ష్యంపైనే గురి పెట్టాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు తెలంగాణ యువ మేధావులపై కన్నేసి మత్తు పదార్థాలకు వైపు మళ్లించి బానిసలుగా మారుస్తున్నారని పేర్కొన్నారు. సెల్‌ఫోన్‌లకు యువత ఎలా బానిసలుగా మారుతున్నారో మత్తు పదార్థాలకు అలాగే గురవుతున్నారన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనకు విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు. పల్లెల్లో సైతం ప్రచార రథాలను ఏర్పాటు చేసి యువతలో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. యాంటీ డ్రగ్స్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎఫ్‌ఆర్‌వో స్వర్ణలత, డీహెచ్‌ఇడబ్ల్యు కో-ఆర్డినేటర్ అరుణ, జనరల్ స్పెషలిస్టు సుచరిత, నశముక్త భారత్ కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ శ్యామల, ఎస్ఐ శ్రీనివాస్, పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, సీఐ

ఆర్టీసీకి దసరా ధమాకా

- ఖని డిపోకు రూ.2.5కోట్లు
- కరీంనగర్ రీజియన్‌లోనే 2వ స్థానంలో డిపో
- సోమవారం ఒక్కరోజే రూ.54.54లక్షల ఆదాయం
- డిపో మేనేజర్ నాగభూషణం




డిపో మేనేజర్ నాగభూషణం

కళ్యాణ్‌నగర్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది దసరా పండుగ ఆర్‌టీసీకి భారీగా ఆదాయం సమకూరింది. కరీంనగర్ రీజియన్‌లో కరీంనగర్ డిపో మొదటి స్థానంలో నిలువగా రెండో స్థానంలో గోదావరిఖని ఆర్‌టీసీడిపోకు అత్యధికంగా రూ.2.52 కోట్ల ఆదాయం వచ్చినట్టు గోదావరిఖని డిపో మేనేజర్ ఎం నాగభూషణం చెప్పారు. సెప్టెంబరు 20 నుంచి అక్టోబరు 6వ తేదీ వరకు గోదావరిఖని డిపోకు రెగ్యులర్ బస్సులతోపాటు 184ప్రత్యేక బస్సులు నడపడంతో రూ.2.5కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. సోమవారం అత్యధికంగా రూ.54.54 లక్షల ఆదాయం వచ్చిందని, వివిధరూట్లలో 67,833 కిలోమీటర్లు సర్వీసులను తిప్పగా అదనంగా 13,500కిలో మీటర్లను బస్సులను తిప్పినట్టు, కిలోమీటర్‌కు రూ.80.35 ఆదాయం సమకూరగా, ఓఆర్ 126 ఇచ్చిందన్నారు. కరీంనగర్ రీజియన్‌లోనే గోదావరిఖని డిపో రెండో స్థానంలో నిలిచిందని, డ్రైవర్లు, కండక్టర్లు, అధికారుల సమన్వయంతో డిపోకు అత్యధికఆదాయం సమకూరిందని, సహకరించిన సిబ్బందికి డీఎం కృతజ్ఞతలు తెలిపారు.

ఖని బస్టాండ్ నుంచి మేడారం బస్సు సర్వీస్

గోదావరిఖని నుంచి మేడారానికి ఈనెల 10న ప్రత్యేక సూపర్ లగ్జరీ సర్వీస్ నడుపుతున్నట్టు ఖని ఆర్‌టీసీ డిపో మేనేజర్ ఎం నాగభూషణం తెలిపారు. గోదావరిఖని బస్టాండ్ నుంచి ఉదయం 5గంటలకు బయలుదేరి రామప్ప, లక్నవరం, మేడారం, బొగాత వాటర్ ఫాల్స్‌ను సందర్శించి తిరిగి సాయంత్రం 5గంటల బయలు దేరి గోదావరిఖనికి చేరుకుంటుందని, ఈ సర్వీస్‌కు చార్జి పెద్దలకు రూ.900, పిల్లలకు రూ.700 నిర్ణయించినట్టు తెలిపారు. వివరాలకు 7013504982, 7382847596 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న రూరల్ సీఐ వెంకట్

శంకరపట్నం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం కేశవపట్నంలో హుజూరాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ ఆధ్వర్యంలో మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనాలు తనిఖీ చేసి నంబర్ ప్లేట్ లేని 22 వాహనాలను సీజ్ చేశారు. అనంతరం సీఐ వెంకట్ రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృత్యువాత


సాగర్ (ఫైల్)

జమ్మికుంట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండలం శాయంపేట గ్రామానికి చెందిన పంజాల సాగర్ (45) ధర్మారం పరిధిలోని రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తు తెలియని రైలు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. సాగర్ మంగళవారం ఉదయం ఇంటి నుంచి తన ద్విచక్రవాహనంపై కిరాణ సామగ్రి కోసం జమ్మికుంటకు బయలుదేరాడు. ధర్మారం రైల్వే ట్రాక్ దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొని అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి


మల్లయ్య (ఫైల్)

వెల్గటూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన బోగ మల్లయ్య (42) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మల్లయ్య ఈనెల 2న రాత్రి రోడ్డు దాటుతుండగా ధర్మారావుపేటకు చెందిన కొప్పు సాయికుమార్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని అజాగ్రత్తగా నడుపుతూ మల్లయ్యను ఢీకొట్టాడు. తీవ్రగాయాలైన మల్లయ్య కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

రూ.6,400 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 6,400 రూపాయలు పలికింది. మంగళవారం మార్కెట్ యార్డుకు 52 మంది రైతులు 319 క్వింటాళ్ల విడి పత్తి, 16 మంది రైతులు 19 క్వింటాళ్ల గోనె సంచుల్లో పత్తి విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వార గరిష్ఠ ధర రూ.6,400, కనిష్ఠ ధర రూ.3500 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న ఇంటర్ విద్యార్థి మొగుళ్ల యశ్వంత్‌ను ఢీకొట్టి ప్రమాదానికి కారణమైన కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన మలావత్ గణేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాహుల్‌రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలోని మొగుళ్ల యశ్వంత్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడని తెలిపారు. గత నెల 20న రాచర్లగొల్లపల్లి నుంచి ఎల్లారెడ్డిపేట బస్టాండులో దిగి కళాశాలకు రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా తాడ్వాయికి చెందిన గణేశ్ తన బైక్‌తో వెనుక నుంచి ఢీకొట్టాడని చెప్పారు. తీవ్ర గాయాలపాలైన యశ్వంత్‌ను మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారని పేర్కొన్నారు. విద్యార్థి సోదరుడు సాయితేజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ రాహుల్‌రెడ్డి వివరించారు.

విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం..




విద్యార్థి విజ్ఞాన్ మంథన్ ద్వారా నగదు బహుమతులు, స్కాలర్‌షిప్‌లు

జాతీయ డిజిటల్ సైన్స్-2025 టాలెంట్ టెస్ట్‌కు శ్రీకారం

చొప్పదండి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఉత్తమ పరిశోధకులుగా, భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో విద్యార్థి విజ్ఞాన్ మంథన్ (వీవీఎం)ను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా విద్యా ర్థులకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీస్తోంది. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేస్తారు. కేంద్ర ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక, సమాచార సంస్థ ఆధ్వర్యంలో ఎన్‌సీఈఆర్‌టీ, విజ్ఞాన్ ప్రసార్, విజ్ఞాన భారతి సంస్థలు సంయుక్తంగా ప్రతి సంవ త్సరం విద్యార్థి విజ్ఞాన్ మంథన్ ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తాయి.

దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఆరు నుంచి 11వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులు.. 2025-26 సంవత్స రానికిగాను వీవీఎం దరఖాస్తులను ఆహ్వానిస్తుండగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకు నేందుకు ఈ నెల 30 వరకు గడువు విధించారు.

విద్యార్థి విజ్ఞాన్ మంథన్ లక్ష్యాలు...

సైన్స్‌పై విద్యార్థులకు ఆసక్తి కల్పిస్తూ శాస్త్ర, సాంకేతిక రంగంలో అభివృద్ధి వివరాలను విద్యార్థులకు తెలియజేడయమే లక్ష్యం. ఉన్నతస్థాయి వైజ్ఞానిక విద్యను అభ్యసించేందుకు అవసరమైన మార్గాలను ఏర్పాటు చేస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడం లక్ష్యం. జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు భాస్కర స్కాలర్‌షిప్‌ను కూడా అందజేస్తారు.

పరీక్ష విధానం...

వీవీఎం-2025 పరీక్షలో పాల్గొ నేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న సీబీ ఎస్ఈ, ఐసీఎస్ ఈ రాష్ట్ర బోర్డులు అనుమతి పొందిన పాఠశా లల్లో 6, 7, 8 తరగతులు చదివే విద్యార్థులు జూనియర్ విభాగంలో, 9, 10, 11 తరగతులు చదివే విద్యార్థులు సీనియర్ విభాగంలో పరీక్ష రాయాల్సి ఉంటుంది. పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఇంగ్లీష్, హిందీతో పాటు 14 ప్రాంతీయ భాషల్లో పరీక్షను నిర్వహిస్తారు. ప్రతి తరగతి నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన విద్యార్థులను ప్రతి రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారు. మొదటి బహుమతిగా 25 వేలు, రెండో బహుమతిగా 15 వేలు, మూడో బహుమతిగా 10 వేల రూపాయల చొప్పున అందజేస్తారు. జాతీయస్థాయిలో అదనంగా నాలుగు జోన్ల నుంచి ప్రతి తరగతి నుంచి మొత్తం 18 మందికి ప్రత్యేకంగా నగదు పారితోషకాలు అందజేస్తారు. జాతీయస్థాయిలో బహుమతి సాధించిన విద్యార్థులకు ప్రతినెల రెండు వేల రూపాయల చొప్పున ఏడాదిపాటు భాస్కర స్కాలర్‌షిప్‌ను అందజేస్తారు.

దరఖాస్తు చేసుకోవడం ఇలా..

వీవీఎం పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు www.vvm.org.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా పేరును నమోదు చేసుకోవాలి. మరింత సమాచారం కోసం వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. విద్యార్థి వ్యక్తిగతంగా లేదా పాఠశాల నుంచి రిజిస్టర్ చేసుకోవాలి. పాఠశాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఎంపిక చేసిన కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా పరీక్ష నిర్వహిస్తారు.

కనీసం 50 మంది ఒకే పాఠశాల నుంచి దరఖాస్తు చేసు కుంటే కంప్యూటర్ ఇంటర్‌నెట్ సౌకర్యం ఉన్నట్లయితే అక్కడే పరీక్షా కేంద్రాన్ని కేటాయించే అవకాశం ఉంటుంది. ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలి. పరీక్ష వచ్చే నెలలో ఉండే అవకాశాలు ఉంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 8 గంటల మధ్య ఎప్పుడైనా 90 నిమిషాల పాటు పరీక్ష నిర్వహిస్తారు.



తల్లిని బెదిరించిన కేసులో కొడుకుకు జైలుశిక్ష

పాలకుర్తి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రామారావుపల్లెలో తల్లిని చంపుతానని బెదిరించిన కేసులో కొడుకు జైలుపాలయ్యాడు. ఎస్ఐ స్వామి తెలిపిన వివరాల మేరకు రామారావుపల్లి గ్రామానికి చెందిన సందవేన రమేష్ గతేడాది డిసెంబరులో తండ్రి సందవేన శంకర్‌ను కుటుంబ కలహాలు మనసులో పెట్టుకొని హతమార్చాడు. ఆ కేసులో జైలుకు వెళ్లి బెయిల్‌పై తిరిగి వచ్చాడు. కేసు కోర్టులో నడుస్తుండగానే కేసుపెట్టిన తల్లి సందవేన గట్టమ్మని చంపుతానని బెదిరించాడు. దీంతో ఆమె జూన్ 12న బసంత్‌నగర్ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. కోర్టు కానిస్టేబుల్ ఎన్ రమేష్, లైజెనింగ్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ శంకర్ సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టగా ఏపీపీ నహీద పర్వీన్ వాదనలు వినిపించారు. మంగళవారం గోదావరిఖని మేజిస్ట్రేట్ దురువ వెంకటేష్ రమేష్‌కు మూడు నెలల 16 రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. నిందితుడికి శిక్ష పడేలా చేసిన ఎస్ఐ స్వామి, కోర్టు కానిస్టేబుల్ రమేష్‌ను సీఐ, ఏసీపీ అభినందించారు.

వరి పంటపై పందుల దాడి

మల్యాల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నూకపల్లి, రామన్నపేట గ్రామాల పరిధిలో గల వరి పంటను నూకపల్లికి చెందిన కొందరి పందులు ధ్వంసం చేస్తున్నాయంటూ మంగళవారం పలువురు రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రతి ఏటా పందుల దాడితో తీవ్రంగా నష్టం పోతున్నామని, రెండు రోజులుగా కూడా పందులు పంటను నష్టపరుస్తున్నాయని రైతులు తెలిపారు. పందుల యజమానుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని, తగు చర్యలు తీసుకోవాలని రైతులు పోలీసులను కోరారు.

దాడికి పాల్పడిన సంఘటనలో ఒకరిపై కేసు

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ భూమిలో తనకు వాటా ఉందని ఎందుకు దున్నుతున్నారంటూ మహిళపై దాడి చేసిన ఘటనలో ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన బాలరాజు నరేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాహుల్‌రెడ్డి మంగళవారం తెలిపారు. గ్రామంలోని బాలరాజు కావ్య తన భర్త నర్సాగౌడ్‌లు కలిసి ఇటీవల వరి పంటను కోసి గ్రామ శివారులో ఉన్న ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం ఆరబెట్టారని పేర్కొన్నారు. ఈ నెల 7న బాలరాజు నరేశ్ అక్కడకు చేరుకుని వ్యవసాయ భూమిలో తనకు వాటా ఉందని పేర్కొంటూ గొడవకు దిగాడని వివరించారు.

అసభ్యపదజాలంతో దూషించడంతో పాటు బండరాయితో కావ్యపై దాడి చేశాడని పేర్కొన్నారు. అంతటితో ఆగని నరేశ్ కావ్య భర్త నర్సాగౌడ్ ముఖంపై కొట్టగా గాయమైందని తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు నరేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ రాహుల్‌రెడ్డి వివరించారు.

ఏసీబీ వలలో డ్రగ్ కంట్రోలర్ అధికారులు

- రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏడీ, ఇన్‌స్పెక్టర్, సహాయకుడి అరెస్టు - డ్రగ్ కంట్రోల్ కార్యాలయంలో తనిఖీ



ఏసీబీకి చిక్కిన ఏడీ శ్రీనివాసులు, డీఐ కార్తీక్‌రెడ్డి, ప్రైవేట్ ఉద్యోగి రాము, వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్

కరీంనగర్ క్రైం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో మెడికల్ షాపు నిర్వాహకుడి వద్ద నుంచి లంచం తీసుకున్న కేసులో ఇద్దరు డ్రగ్ కంట్రోలర్ అధికారులతోపాటు ఓ సహాయకుడు మంగళవారం అరెస్ట్ అయ్యారు. కరీంనగర్ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) డీఎస్పీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో డ్రగ్ కంట్రోల్ ఏడీ మర్యాల శ్రీనివాసులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్తిక్ భరద్వాజతోపాటు వారికి సహాయకుడిగా పనిచేస్తున్న ఒక ప్రైవేట్ వ్యక్తి పుల్లూరి రామును అరెస్టు చేశారు. డీఎస్పీ వివరాల ప్రకారం.. కరీంనగర్ కోర్టు సమీపంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ మెడికల్ షాపు లైసెన్స్ రెన్యూవల్ చేసేందుకు నిర్వాహకుడిని డ్రగ్ కంట్రోల్ ఏడీ మర్యాల శ్రీనివాసులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్తిక్ భరద్వాజరెడ్డి రూ.20 వేలు లంచం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫిర్యాదుదారుడి వద్ద నుంచి రూ.20 వేలు తీసుకురావాలని కార్యాలయంలో ప్రైవేట్ సహాయకుడిగా పనిచేస్తున్న రామును సదరు హాస్పిటల్‌కు పంపించారు. మంగళవారం సాయంత్రం ఆస్పత్రి సమీపంలో రోడ్డుపై నిర్వాహకుడి వద్ద నుంచి రాము రూ. 20 వేలు తీసు కుంటుండగా అక్కడే మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం కరీంనగర్ చైతన్యపురిలోని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. పలు మెడికల్ షాపుల లైసెన్స్‌లకు సంబంధించిన ఫైల్స్‌ను, ఇతర రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కార్యాలయంలో ఉన్న డ్రగ్ కంట్రోల్ ఏడీ మర్యాల శ్రీనివాసులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్తిక్ భరద్వా జరెడ్డిని అరెస్టు చేశారు. లంచం డబ్బులు సీజ్ చేశామని, ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నామని డీఎస్పీ తెలిపారు. విచారణ అనంతరం ముగ్గురిని బుధవారం కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరు పర్చనున్నట్లు చెప్పారు.

● లంచం లేనిదే మెడికల్ షాపు లైసెన్స్ రెన్యూవల్ కాదు

జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రులు, మెడికల్‌షాపుల్లో చాలా వరకు ఫార్మసిస్టులు లేకుండానే నడుస్తున్నాయనే ఆరోపణలున్నా యి. జిల్లా వ్యాప్తంగా 400పైగా ప్రైవేట్ ఆస్పత్రులు, 800పైగా మెడికల్ షాపులు నడుస్తున్నట్లు అంచనా. ఈ ఆస్పత్రులు, మెడికల్‌షాపుల్లో ఫార్మాసి స్టుల సర్టిఫికెట్‌తో లైసెన్స్‌లు తీసుకొని ఔషధా లపై పరిజ్ఞానంలేని వారు నడిపిస్తున్నారని, ఇది ప్రమాదకరమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియంత్రణ చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు నెలనెలా మామూళ్లు ముట్టజెప్పాలని డిమాండ్ చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు కరీంనగర్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులపై ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. లంచాల కోసం వేధింపులు భరించలేకనే ఏసీబీని ఆశ్రయించారని సమాచారం.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

- బంగారు ఆభరణాలు, నగదు అపహరణ

కోరుట్ల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ముత్యాలవాడలో ఉంటున్న చిరుమల్ల రాజగంగా రాం-సరళ దంపతుల ఇంటి తాళం పగులగొట్టిన దొంగలు బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. చిరుమల్ల రాజగంగారాం- సరళ దంపతులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తుండగా కుటుంబంతో కలిసి తిరుపతి దైవదర్శనానికి నాలుగు రోజు క్రితం వెళ్లారు. మంగళవారం రాజగంగారాం ఇంటి తలుపు తెరిచి ఉన్న విషయాన్ని పొరుగింటి వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం విషయం చిరుమల్ల రాజగంగారంనకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. కాగా రాజగంగారం ఇంట్లోని బీరువాలో ఏడు తులాల బంగారం, రెండు కేజీల వెండి, లక్ష రూపాయల నగదు ఉందని తెలిపాడు. కాగా బాధితుడు ఇంటికి తిరిగి వస్తే ఎంత అపహర ణకు గురైందో తెలుస్తుంది. కాగా పోలీసులు కాలనీలో ఉన్న సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.


కిరాణా యజమాని ప్రసాద్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఏఎస్సై శ్రీనివాస్

కిరాణ షాపులో దొంగతనం..

వెల్గటూర్: మండల కేంద్రంలోని బాలాజీ కిరాణంలో సోమవారం రాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితుడు రేణికుంట ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి దుకాణం మూసివేసి ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉండడం గమనించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సీసీ ఫుటేజీని పరిశీలించారు. అర్ధరాత్రి ముగ్గురు వ్యక్తులు దొంగతనానికి రాగా ఒకరు మాత్రమే లోనికి చొరబడినట్లు నిర్ధారించారు. దుండగుడు 15,000 రూపాయలు అపహరించినట్లు బాధితుడు ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

శిథిలావస్థలో విశ్రాంతి భవనం

- 18 ఏళ్లుగా ఆలనాపాలనా కరువు - వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్న ప్రజలు

గంగాధర, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఒకటి కాదు రెండు కాదు 40 ఏళ్లనాటి పురాతన విశ్రాంతి భవనం. కొన్ని తరాల నుంచి మంత్రులు, పాలకులకు, అధికారులకు ఎందరికో ఆతిథ్యం ఇచ్చిన అలనాటి అద్భుతమైన భవనం నేడు వినియోగంలో లేకపోవడంతో శిథిలమై కనుమరుగవుతోంది. చొప్పదండి నియోజకవర్గంలో గంగాధర సమితిగా ఉన్న సమయంలో ఇక్కడ విశ్రాంతి భవనం నిర్మించాలని ప్రతిపాదించారు. గంగాధర మండల కేంద్రంలో నిర్మించిన గెస్ట్‌హౌస్‌ను 1962లో అప్పటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రారంభించారు. అప్పటి నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులకు సుమారుగా 40 సంవత్సరాలు ఎందరో ప్రముఖులకు ఆతిథ్యమిచ్చింది. 18 సంవత్సరాలుగా ఆలనాపాలనా లేకపోవడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరింది. మండల కేంద్రంలో సుమారుగా ఆరు గుంటల విస్తీర్ణంలో స్థలం మధ్యలో నిర్మించిన గెస్ట్ హౌస్ నేడు వెలవెలబోతోంది. ఇక్కడికి అధికారిక కార్యక్రమాలకు వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు వసతులు లేకపోవడంతో కరీంనగర్ వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికైనా గెస్ట్‌హౌస్‌కు మరమ్మతులు చేయించి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాల్సిన బాధ్యత అధికారులు, పాలకులపై ఉంది.


శిథిలావస్థకు చేరిన గంగాధర మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్

ఇంట్లోకి చొరబడి మహిళపై హత్యాయత్నం

- అడ్డువచ్చిన వృద్ధుడిపై దాడి
- పట్టుకొని కట్టేసిన కాలనీవాసులు

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇంట్లోకి చొరబడి ఒంటరిగా ఉన్న మహిళ రాపెల్లి గీతపై ఇద్దరు వ్యక్తులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. అడ్డు వచ్చిన వృద్ధుడు కోనేటి ఎల్లయ్యపై దాడికి దిగారు. ఓ వ్యక్తి పారిపోగా ఆగ్రహించిన కాలనీవాసులు సిరిసిల్ల పట్టణానికి చెందిన వ్యక్తి మల్లేశంను పట్టుకుని తాడుతో కట్టేసి చితకబాదారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు, బాధితురాలి కథనం మేరకు.. ఎల్లారెడ్డిపేటలో గీత తన భర్త కృష్ణకాంత్‌తో కలిసి జీవిస్తోంది. ఆమెకు తన తండ్రి నుంచి వచ్చిన ఆస్తిని పేరు మార్పిడి కోసం కుటుంబ, నివాస ధ్రువీకరణ పత్రం అవసరమైంది. దాంతో గీత భర్త కృష్ణకాంత్ సిరిసిల్లలో పనిచేస్తున్న చోట పరిచయమున్న ఇద్దరు వ్యక్తులు మల్లేశం, గణేశ్‌లకు విషయం చెప్పాడు. తమకు పరిచయమున్న సిరిసిల్లలోని మాసాల గణేశ్ ధ్రువీకరణ పత్రాలు ఇప్పిస్తాడని అందుకు రూ.30 వేలు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కృష్ణకాంత్ రూ.30 వేలు చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. మాసాల గణేశ్‌కు రెండు విడతల్లో రూ.7,500 వేలు ఆన్‌లైన్ ద్వారా పంపించాడు. తమకు డబ్బులు ఇవ్వాలని మల్లేశం, గణేశ్‌లు కృష్ణకాంత్‌ను ఒత్తిడి చేశారు. మల్లేశం, గణేశ్‌లు ఎల్లారెడ్డిపేటలోని మహిళ గీత ఇంటిలోనికి చొరబడి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె కేకలు వేయడంతో మల్లేశం ఆమెపై ముసుగు వేయగా గణేశ్ గొంతు నొక్కేందుకు సిద్ధమయ్యాడు. అరుపులు విన్న వృద్ధుడు కోనేటి ఎల్లయ్య, అతని కొడుకు అంజనేయులు చేరుకుని అడ్డుకునే ప్రయత్నం చేశారు. గణేశ్ అక్కడ నుంచి తప్పించుకున్నాడు. మల్లేశం పారిపోతున్న క్రమంలో పట్టుకునేందుకు ఎల్లయ్య యత్నించడంతో కర్రతో దాడి చేయడం వల్ల తలకు బలమైన గాయమైంది. కాలనీవాసులు అప్రమత్తమై మల్లేశంను పట్టుకుని కట్టేసి చితకబాదారు. సమాచారం అందుకున్న ఎస్ఐ రాహుల్‌రెడ్డి ఆధ్వర్యంలోని పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మల్లేశంను అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. బాధితురాలు గీత ఫిర్యాదు మేరకు మల్లేశం, గణేశ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాహుల్‌రెడ్డి తెలిపారు.



నిందితుడిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు, గాయపడిన వృద్ధుడు ఎల్లయ్య

ఇద్దరి బైండోవర్

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): అటవీ భూముల్లోకి ప్రవేశించి చెట్లను తొలగించడంతో పాటు చదును చేసిన సంఘటనలో కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు హీరామండి, పాపియను తహసీల్దార్ ముక్తర్‌పాషా ఎదుట హాజ రు పరిచామని ఎస్ఐ లక్ష్మణ్ మంగళవారం తెలిపారు. వీర్నపల్లి మండలం శాంతినగర్ శివారులోని అటవీ భూములను హీరామండి, పాపియ చదును చేసేందుకు వచ్చారని పేర్కొన్నారు. ముందస్తు చర్యలో భాగంగా తహసీల్దార్ ముక్తర్ పాషా ఎదుట బైండోవర్ చేశామని ఎస్ఐ లక్ష్మణ్ వివరించారు.

రూ. 80 వేలు సీజ్

కాల్వశ్రీరాంపూర్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో కాల్వశ్రీరాంపూర్ మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్ఐ వెంకటేష్ ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం కాల్వశ్రీరాంపూర్ చెందిన ఆరే మల్లారెడ్డిని తనిఖీ చేయగా రూ.80 వేల నగదు లభించింది. దీంతో అతని నుంచి వివరాలు సేకరించగా సరైన ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నేత్రదానం

శంకరపట్నం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన కటికరెడ్డి సుమంత్ (నరేష్‌రెడ్డి) గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కాగా కుటుంబ సభ్యుల అంగీకారంతో ఎల్వీ ప్రసాద్ ఐ ఆస్పత్రి వారు నేత్రాలు సేకరించారు. పుట్టెడు దుఃఖంలో నేత్రదానానికి అంగీకరించిన కుటుంబసభ్యులను గ్రామస్థులు అభినందించారు.

యోగా పోటీల్లో పతకాలు సాధించాలి


యోగా పోటీలకు ఎంపికైన క్రీడాకారులను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి యోగాసన పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించాలని జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో జిల్లా నుంచి రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులను సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా యోగా క్రీడాకారులు ఈ నెల 9 నుంచి 12 వరకు మైసూర్‌లో జరగనున్న 50వ సీనియర్స్ జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. జాతీయస్థాయి పోటీలకు పురుషుల విభాగంలో పి స్వరూపచారి, ఎల్ కోటేశ్వర్‌రావు, మహిళల విభాగంలో జె అమని, పి సుగుణ, బి ప్రవళిక ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, యోగా కోచ్‌లు వి కిష్టయ్య, జి రామకృష్ణ, పి మల్లేశ్వరి పాల్గొన్నారు.


జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు

జాతీయ యోగా పోటీలకు ఎంపిక

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రంలో మైసూర్‌లో జరగనున్న 50వ జాతీయ యోగా పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. జిల్లాకు చెందిన సీనియర్ క్రీడాకారులు పసుపుల ప్రణయ్, గోక వినోద్‌కుమార్, ఓరగంటి రామకృష్ణ జాతీయ యోగ సీనియర్ విభాగం పోటీలకు ఎంపికావడంతో మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అజ్మీరా రాందాస్, యోగ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్, యోగ సాధకులు అశోక్, లావణ్య, దేవయ్య, కనకయ్య, శ్రీదేవి, తిరుపతి అభినందించారు. ఈ నెల 8 నుండి 15వ తేది వరకు మైసూర్‌లో జరిగే 50 జాతీయ యోగ పోటీలకు జిల్లా క్రీడా కారులు పసుపుల ప్రణయ్, గోక వినోద్‌కుమార్, ఓరగంటి రామకృష్ణ తరలివెళ్లారు.

వైభవంగా కోజాగరి పౌర్ణమి వ్రతపూజ

పాలల్లో చంద్రుడిని దర్శించుకున్న భక్తులు



రాజన్న ఆలయంలో కోజాగరి వ్రతపూజకు హాజరైన భక్తులు

వేములవాడ కల్చరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం రాత్రి కోజాగరి పౌర్ణమి వ్రతపూజను అర్చకులు వైభవంగా చేపట్టారు. ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి సందర్భంగా రాజన్న ఆలయంలో రాత్రి 12 గంటల వరకు కోజాగరి (మహాలక్ష్మీ, క్షీరచంద్ర) పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాలలో చంద్రుడిని దర్శించుకున్నారు. కోజాగరి పూర్ణిమ వ్రతం రోజున పాలలో చంద్రుడిని దర్శించుకుంటే జన్మ ధన్యమవుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

రేవతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పార్వతిరాజరాజేశ్వర స్వామివారలకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పరివార దేవతార్చనలు నిర్వహించగా శ్రీ అనంతపద్మ నాభ స్వామి వారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకం చేపట్టారు.



పాలల్లో చంద్రుడిని దర్శించుకుంటున్న భక్తులు, అర్చకులు

ప్రణాళిక ప్రకారం విస్తరణ పనులు పూర్తి చేయాలి

- రాజన్న సిరిసిల్ల కలెక్టర్ ఎం. హరిత
- రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధిపై అధికారులతో సమీక్ష
- భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలన

వేములవాడ కల్చరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. రాజన్న, భీమేశ్వర ఆలయంలో జరుగుతున్న అభిషేకం, అన్నపూజ, కోడె క్యూలైన్ కౌంటర్స్ ప్రసాదం తయారీ విభాగం, నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతం మండపాల పనులను మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆలయ అతిథి గృహంలో వీటీడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్‌కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్యనారాయణమూర్తి వివరించారు. ప్రస్తుతం భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరాతీశారు.



భీమేశ్వర ఆలయంలో చేపడుతున్న పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ హరిత

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఆలయ విస్తరణకు పెండింగ్ పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రోజువారీగా చేపట్టే పనుల వివరాలు ఇవ్వాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. వచ్చే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సంబంధిత ఉద్యోగులను ఆదేశించారు. సమావేశంలో ఆర్‌అండ్‌బీ సీఈ రాజేశ్వర్‌రెడ్డి, ఆలయ ఈవో రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య సత్యనారాయణ మూర్తి, అధికారులు నరసింహచారి, అన్వేష్, విజయప్రకాశ్‌రావు, అన్సార్ ఉన్నారు.

'నవోదయ' దరఖాస్తు గడువు పొడిగింపు

చొప్పదండి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరానికిగాను 9, 11వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే గడువు పొడిగించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 వరకు గడువు ఉందని, ప్రస్తుత విద్యాసంవత్సరంలో 8, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్సారెస్పీకి 1,51,480 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

జగిత్యాల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ 37 గేట్లు ఎత్తి 1,51,480 క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరిలోకి వదులుతున్నారు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు ప్రస్తుతం 80.053 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇందులో కాకతీయ కాలువకు 4,000, సరస్వతీ కాలువకు 650, లక్ష్మీ కాలువకు 200 క్యూసెక్కులు విడుదల అవుతోంది.

వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవం



రథంపై కొలువుదీరిన శ్రీవారు



స్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

- భక్తులకు రథంపై దర్శనమిచ్చిన గోవిందుడు
- స్వామి వారిని దర్శించుకున్న విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కేటీఆర్



శ్రీవారి రథోత్సవంలో పాల్గొన్న ప్రజలు

సిరిసిల్ల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి రథోత్సవం వైభవంగా సాగింది. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తుల జయజయధ్వానాలతో 30 అడుగుల ఎత్తుతో ఉన్న రథంలో స్వామివారిని సిరిసిల్ల పట్టణంలో ఊరేగించారు. రథయాత్రను చూడడానికి సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాలతో పాటు మహా రాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. భక్తులు రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. ప్రతియేటా శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవోపేతంగా జరుగుతాయి.

మహారథంపై శ్రీస్వామి వారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పంటలతో రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం దేవాలయం సిబ్బంది, అర్చకులు ఆది శ్రీనివాస్‌ను సన్మానించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెల్ముల స్వరూప తిరుపతిరెడ్డి, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఉపాధ్యక్షుడు బొప్ప దేవయ్య, టీపీసీసీ కో ఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు కాముని వనిత, పీసీసీ మాజీ కార్యదర్శి గడ్డం నర్సయ్య, మాజీ కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు. రథోత్సవాన్ని సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ముందుగా స్వామి వారిని దర్శించుకొని కేటీఆర్ పూజలు నిర్వహించారు. నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీన్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, పట్టణ మహిళ విభాగం అధ్యక్షురాలు బత్తుల వనజ, మాజీ కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు. వెంకటేశ్వర స్వామిని జిల్లా జడ్జి డి నీరజ, ఎస్పీ మహేష్ బీ. గితే వేర్వేరుగా దర్శించుకున్నారు. రథోత్సవానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక పెద్ద బజారు, గాంధీచౌక్, అంబేద్కర్ నగర్ నుంచి వాహనాలు రాకుండా పోలీసులు బారీకేడ్లను ఏర్పాటు చేశారు. ఉచిత దర్శనం రద్దు చేయడంతో భక్తులు మండిపడ్డారు.

వరద ప్రదాయిని

- వరద కాలువ నీటితో జోరుగా పంటల సాగు
- సాగులోకి బీడు భూములు..



వరదకాలువ

మల్యాల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రవహించే వరద కాలువ రైతులకు వరప్రదాయినిగా మారింది. ఒకప్పుడు నీటి సౌకర్యం అంతంతమాత్రమే అందుబాటులో ఉండడంతో రైతాంగం సాగు నీటి కోసం అనేక ఇబ్బందులు పడగా ప్రస్తుతం వరద కాలువతో సాగు విస్తీర్ణం పెరిగింది. పదేళ్ల క్రితం అందుబాటులోకి వచ్చిన వరద కాలువ మండలంలో దాదాపుగా 15 కి.మీ.ల మేర ప్రవహిస్తుండగా ఆ నీటితో చెరువులు, కుంటల్లో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో ఒక్క మల్యాల మండలంలోనే గతంలో కంటే దాదాపు 5వేల ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం పెరిగినట్లు వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

గతంలో వానాకాలం పంటలను కొంత మేరే సాగు చేయగా ఇప్పుడు రెండు సీజన్లలో పంటలు సాగు అవుతున్నాయి. మెట్ట ప్రాంతమైన మల్యాల మండలంలోని రైతులు వ్యవసాయ బావులపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. మండలంలో వరద కాలువ రాక ముందు సుమారు 9వేల ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా ఇప్పుడు 14వేల ఎకరాల సాగు విస్తీర్ణం పెరిగింది. వరితో పాటు మొక్కజొన్న, పత్తి, పసుపు తదితర పంటలు సాగవుతున్నాయి. మల్యాల మండలంలోని సర్వాపూర్, ముత్యంపేట, మల్యాల, నూకపెల్లి, రామన్నపేట, గొల్లపల్లె, రాంపూర్ గ్రామాల పరిధిలో వరద కాలువలో నిరంతరం నీరు ఉంటుండడంతో కాలువ వెంబడి గల ఉన్న వ్యవసాయ బావుల్లో భూగర్భ జలాలు పెరిగాయి. వరద కాలువ నీటితో తాటిపెల్లి పెద్ద చెరువు, పోతారంలోని చెరువును నింపుతున్నారు. దీంతో ఆయా చెరువుల కింద వందలాది ఎకరాల్లో రైతులు పంటల సాగు చేస్తున్నారు. వందలాది మంది ఓగులాపూర్, మద్దుట్ల, మల్యాల, ముత్యంపేట, సర్వాపూర్, బల్వంతాపూర్‌కు చెందిన రైతులు వరద కాలువ నుంచి వ్యవసాయ పొలాలకు కిలో మీటర్ల మేర పైపులైన్లు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ఈ ప్రాంతంలో సాగు విస్తీర్ణం పెరిగి వరద కాలువ వరప్రదాయినిగా మారిందని పేర్కొంటున్నారు.

వరద కాలువపై పంప్‌హౌస్

మండలంలోని రాంపూర్ గ్రామ శివారులో వరద కాలువ 73 కి.మీ వద్ద పంప్‌హౌస్ నిర్మాణం కూడా రైతులకు వరంగా మారినట్లు అయింది. ఎత్తి పోతలు లేని సమయంలో గేట్లు మూసి ఉండడంతో కాలువలో నీరు నిరంతరం నిలిచి ఉంటుంది. దీనికి తోడు నూకపల్లి శివారులో గల వరద కాలువ 77 కి.మీ వద్ద క్రాస్ రెగ్యులరేటర్ నిర్మాణంతో నాలుగు కిలోమీటర్ల మేర కాలువలో నీరు నిలిచి నూకపల్లి, రామన్నపేట, మద్దుట్ల, గొల్లపల్లె గ్రామాల రైతులకు నీరు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది. దీంతో మల్యాల మండల వ్యాప్తంగా వరద కాలువతో సాగు, తాగునీరుకు ఢోకా లేకుండా పోయింది.



పెరిగిన వరి సాగు

రాంచందర్‌రెడ్డి, రైతు, ముత్యంపేట



వరద కాలువ నీటితో భూగర్భ జలాలు పెరిగాయి. వరద కాలువతో యేటా రెండు పంటలు వరి సాగు చేస్తున్నాం. గతంలో ఈ ప్రాంతంలో సాగు నీటికి అనేక ఇబ్బందులు పడగా ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. వరద కాలువపై నిర్మించిన పంప్‌హౌస్‌లతో నీరు ఎల్లప్పుడూ కాలువలో నిలిచి ఉండడంతో రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారింది.

శివ పార్వతుల కల్యాణం

తంగళ్లపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శ్రీ శివలింగ భక్త మార్కండేయ దేవాలయంలో శివ పార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. మంగళవారం పురోహితుల వేద మంత్రాలు భక్తుల శివనామస్మరణతో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పద్మశాలి సంఘం అధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

శివకేశవుల రథోత్సవం

ముస్తాబాద్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీశివకేశవుల ఆలయంలో రథోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ మిరుదొడ్డి శరయ్య ఆధ్వర్యంలో వేద పండితులు హరీశ్‌శర్మ తదితరుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివపార్వతులు, లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను వేరువేరు రథాలపై పుర వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతుల నడుమ ప్రత్యేక అలంకరణలు, ఏర్పాట్లు, దాండియా ఆటల మధ్య శివకేశవుల రథోత్సవం కోలాహలంగా సాగింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒరగంటి తిరుపతి, ఆగుళ్ల రాజేశం, బండి ఎల్లం, దొరగొల్ల బాలయ్య, సంతోష్‌రావు, రాంచంద్రం, బండారి సత్తయ్య, తాళ్ల రాజు, కోడె శ్రీనివాస్, జనగామ శ్రీనివాస్, పర్శ తిరుపతి, భక్తులు, పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణం

గంభీరావుపేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సీతారాం బజార్‌లో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం మంగళవారం కన్నుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య అత్యంత వైభవంగా కల్యాణం సాగింది. నాఫ్స్‌కాప్ చైర్మెన్ కొండూరు రవీందర్‌రావుతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు, పలువురు నాయకులు కల్యాణం తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు.

పెన్షనర్ల బకాయిలు ఇచ్చే వరకు ఆందోళన

రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి

సుభాష్‌నగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలు ఇచ్చే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని రేవా(రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి అన్నారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో మాట్లాడారు. 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధానకార్యదర్శి సుంకిశాల ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఏడాదిన్నరగా ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన జీపీఎఫ్, జీఐఎస్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ అందలేదన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తరువాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్స్ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఉండేది కాదన్నారు.

ఈ విషయమై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా పెడచెవిన పెడుతోందని, అందుకే ధర్నా చేపట్టాల్సి వచ్చిందని అన్నారు. ఉపాధ్యక్షులు గద్దె జగదీశ్వరచారి, ఎం. భారతి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ బకాయిలు వచ్చే వరకు పోరాటం చేస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని అన్నారు. బకాయిలు రాక పిల్లల పెళ్లిల్లు చేయలేక పోతున్నామని, ఇల్లు కట్టుకోలేకపోతున్నామని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రయోజనాలు ఇవ్వాలని, లేని పక్షంలో ఆరమణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కోశాధికారి కనపర్తి దివాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ధర్మేందర్, ప్రధాన కార్యదర్శి కె.భోగేశ్వర్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె. దేవదాసు, సిద్దిపేట జిల్లా బాధ్యుడు కిషన్ నాయక్, రాములు, జగిత్యాల జిల్లా బాధ్యుడు ఎం.రామిరెడ్డి, సిరిసిల్ల జిల్లా బాధ్యుడు మల్లారపు పురుషోత్తం, పెద్దపల్లి జిల్లా బాధ్యుడు సత్యనారాయణ పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న కోహెడ చంద్రమౌళి

కొండగట్టులో భక్తుల రద్దీ

మల్యాల, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయ స్వామిని మంగళవారం వేలాదిగా భక్తులు దర్శించుకున్నారు. వేకువజాము నుంచే తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. ఆలయంలో స్వామి వారికి మొక్కులు చెల్లించుకొని బేతాళుడు, రాముల వారి వద్ద పూజలు చేశారు.



కొండగట్టులో గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులు

కొండగట్టులో గిరిప్రదక్షిణ

కొండగట్టు అంజనేయస్వామి గిరుల చుట్టూ మంగళవారం గిరిప్రదక్షిణ నిర్వహించారు. హైదరాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయంలోని శివాలయం ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గిరిప్రదక్షిణకు వచ్చిన భక్తులు దిగువ కొండగట్టులో పూజలు నిర్వహించి ప్రదిక్షణ ప్రారంభించారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

- జాతీయస్థాయి ఫారెస్ట్ క్రీడల్లో పతకాలు సాధించాలి
- చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రియాంకవర్గీస్

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రియాంకవర్గీస్ అన్నారు. కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాల మైదానంలో మంగళవారం రీజినల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌ను ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు మైదానంలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఇలాంటి క్రీడలు ఉద్యోగులకు ఆటవిడుపుగా పని చేస్తాయని, తిరిగి విధుల్లో పూర్తి సామర్థ్యంతో పనిచేసేందుకు ఉపయోగపడతాయన్నారు. క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటాలని, జాతీయ స్థాయిలోనూ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. అంతకు ముందు కరీంనగర్, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల నుంచి హాజరైన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్‌తో అతిథులకు క్రీడా వందనం సమర్పించారు. వాలీబాల్, క్రికెట్, అథ్లెటిక్స్, చెస్, క్యారమ్ తదితర క్రీడలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో కరీంనగర్ ఎఫ్‌ఆర్‌వో బాలమని, మెదక్ ఎఫ్‌ఆర్‌వో జోజి, ఇతర జిల్లాల ఎఫ్‌ఆర్‌వోలు, డీవైఎస్‌వో వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రియాంకవర్గీస్

వర్షాలకు నేలవాలిన వరి పంట

అన్నదాతలకు ఆర్థిక భారం

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): వరి పంట చేతికందే సమయంలో కురిసిన వర్షాలకు పైరు నేలవాలడంతో కోతకు అన్నదాతలకు తంటాలు పడుతున్నారు. పొలంలో వర్షపు నీరు నిలిచి యంత్రాలు దిగబడడం వల్ల కోతకు వీలు లేకుండా ఉన్నది. దీంతో గత్యంతరం లేక కూలీలతో కోయాల్సిన దుస్థితి దాపురిస్తోంది. కోసిన పంట తడిసిపోవడం వల్ల ఆరబెట్టడం మరో ప్రయాసగా మారింది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్, బండలింగంపల్లి, హరిదాస్‌నగర్, పదిర తదితర గ్రామాల్లో సాగు చేసిన వరి పంటకు కోత దశకు చేరుకున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు వరి పైరు నేలవాలిపోయింది. కోయకపోతే ఉన్న పంట పొలంలోనే మొలక వస్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. యంత్రాలు బురదలో దిగబడి పోవడంతో రైతులు కూలీలతో కోయించి ఆరబెట్టేందుకు అవస్థలు పడుతున్నారు. యంత్రాలకు గంటకు సుమారు రూ.3 వేలు చెల్లించాల్సిన ధర వర్షంతో నేలవాలిన పైరుకు సుమారు రూ. 9 వేలు చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. యంత్రాలు దిగబడడం వల్ల మిగిలిన వరి పంటను కోసేందుకు ఒక్కో కూలీకి రూ.600 వెచ్చిస్తున్నామని చెబుతున్నారు.



నేలవాలిన వరి పంట

ఆరు లక్షల పెట్టుబడి పెట్టా..

మేడిశెట్టి వజ్రవ్వ, వెంకటాపూర్



మాకున్న నాలుగెకరాలతో పాటు మరో 5 ఎకరాలు కౌలుకు తీసుకుని వరి పంటను సాగు చేశా. సాగుకు మొత్తం రూ. 6 లక్షల పెట్టుబడి పెట్టా. పంట కోత దశకు వచ్చిన సమయంలో గాలివానకు ఐదు ఎకరాల్లో వరి పంట నేలకొరిగింది. పొలం వాన నీళ్ల ఉండడంతో వరి కోత యంత్రం దిగబడింది. కూలీలను పెట్టి కోయిస్తున్నా.



తడిసిన వరిని ఆరబెడుతున్న రైతు

ఆలయాల పునర్నిర్మాణానికి నిధులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఎలిగేడు/పెద్దపల్లి రూరల్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ మండలం రామునిపల్లిలోని సీతారామచంద్రస్వామి దేవస్థాన పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ ద్వారా రూ.50 లక్షలు, పెద్దపల్లి మండలం పెద్దకల్వల రాజరాజేశ్వర స్వామి దేవస్థాన పునర్నిర్మాణానికి రూ.40 లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా శివపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావును సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టాలని సూచించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి, త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. మాజీ సర్పంచ్ కారెంగుల రమేష్, మాజీ ఎంపీటీసీ ఉప్పు కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ అర్కుటి సంతోష్ యాదవ్, డాక్టర్ రమేష్, ఉప్పు సత్తి పటేల్ పాల్గొన్నారు.

మంత్రి జూపల్లికి సన్మానం

కాల్వశ్రీరాంపూర్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కాల్వశ్రీరాంపూర్ మండలం మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం మంత్రి ఎలిగేడు మండలం శివపల్లిలో ఎమ్మెల్యే విజయరమణరావు స్వగృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మంత్రి జూపల్లిని సన్మానించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం అందజేస్తున్న టీచర్

పెద్దపల్లి రూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): హన్మంతునిపేట అంగన్‌వాడీ కేంద్రం-3లో మంగళవారం గర్భిణులకు ఉపాధ్యాయిని రేణుక పౌష్టికాహారం పంపిణీ చేశారు. పోషణ మాసంలో భాగంగా చిన్నారులకు, గర్భిణులకు, తల్లులకు అవగాహన కల్పించారు.

వైద్య శిబిరానికి స్పందన

సుల్తానాబాద్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం మియాపూర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. శిబిరంలో 150 మందికి పరీక్షలు చేశారు. ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మాజీ సర్పంచ్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, హరీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కమాన్‌పూర్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): పెంచికల్ పేటలో పలువురు బాధితులను, బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు పరామర్శించారు. పెంచికల్‌పేటలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన బైరి అంజయ్యగౌడ్, వంగల రాజేందర్ ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. ఇరుగురాల చిన్నవెంకటి, అనవేన నర్సయ్య కుమార్తె ఇటీవల మృతి చెందగా పరామర్శించారు. తాటికొండ శంకర్, ఎద్దు రాజయ్య, కొండ వెంకటేష్, అనిల్‌గౌడ్, గుర్రం లక్ష్మిమల్లు, సంపత్ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

కమాన్‌పూర్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): కమాన్‌పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రెండోసారి మండల కేంద్రానికి తాటిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తడుపునూరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివరాహ స్వామి క్షేత్రం ఆవరణలోని కల్యాణ మండపంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. జిల్లా మాజీ అధ్యక్షుడు కోలేటి రమేష్, జనరల్ సెక్రెటరీ ఎల్లంకి లింగమూర్తి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ చేపట్టారు.

అంజన్న విగ్రహానికి వెండి కిరీటం అందజేత




ఆలయ కమిటీకి వెండి కిరీటాన్ని అందజేస్తున్న దాతలు

సుల్తానాబాద్, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): పూసాల శంభులింగేశ్వర స్వామి అభయాంజనేయ స్వామి విగ్రహానికి లక్ష రూపాయల విలువ గల వెండి కిరీటం, పంచలోహాలతో తయారు చేసిన మకరతోరణాన్ని జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు నీరటి శంకర్ దంపతులు మంగళవారం బహూకరించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులను దాతలు శంకర్‌ను సన్మానించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పురం హరికిషన్‌రావు, డైరెక్టర్లు చొప్పరి సుమన్, కనుకుంట్ల ప్రమీల శ్రీనివాస్, పెగడ శ్యాం, పిట్టల రమేష్, జూలూరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, నాయకులు ఉస్నెం రవి, పురం ప్రేంచందర్ రావు, కంకణాల ఆశాలు, మేకల రాజయ్య, సాయిరి మహేందర్ పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని వ్యతిరేకించండి

గోదావరిఖని, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): అమెరికా మద్దతుతో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న మారణ హోమాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖనిలో సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ గాజాపై దుర్మార్గపు దాడి కొనసాగిస్తుందని, ప్రపంచ శాంతి వల్లించే అమెరికా తమ స్వార్థం కోసం ఇజ్రాయిల్ దేశాన్ని 1948 తర్వాత సృష్టించి పాలస్తీనా ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ప్రజాస్వామ్య రక్షణకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నరేష్, చిలుక శంకర్, ఐ రాజేశం, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు డీ రాజేశం, గుండు రాజయ్య ,పెరుక వెంకటస్వామి, దుర్గం పోచయ్య, కారంగుల నారాయణ, పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మోహన్



నియామకపత్రం అందుకుంటున్న మోహన్

పెద్దపల్లిటౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన ఇమ్మిడిశెట్టి మోహన్ పటేల్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు వనమాల ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ తెలిపారు. హైదరాబాద్‌లో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యాలయం మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా స్థాయి మున్నూరు కాపు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈమేరకు మోహన్ పటేల్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు మోహన్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.

లెక్క తప్పితే వేటే...!

(5వ పేజీ తరువాయి)

సర్వైవల్ టీమ్స్, ఎన్నికల వ్యయ పరిశీలకులు, వీడియోలు, ఫొటోల చిత్రీకరణ చేసి ఖర్చును లెక్కిస్తారు. అభ్యర్థులు చేసిన ఖర్చుకు సంబంధించి తక్కువ చేసి లెక్కలు సమర్పించినప్పుడు వీడియోలు, ఫొటోలను పరిశీలించి సరి చేస్తారు. ఎన్నికల కోసం వాడే ప్రచార సామగ్రి, తదితర వాటికి ఎన్నికల సం ఘం ధరలు నిర్ణయించింది. ఆ ధరల ప్రకారమే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు చూపాల్సి ఉంటుంది.

● **ఎన్నికల సంఘం నిర్ణయించిన ధరలు**

ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు, బ్యాడ్జీలు, వాల్‌రైటింగ్స్, నమూనా బ్యాలెట్లు, తదితర వాటిని ముద్రించి ఓటర్లకు పంపిణీ చేస్తారు. అలాగే ప్రచారానికి మైకులు, లౌడ్ స్పీకర్లు వినియోగిస్తుంటారు. వీటన్నింటికీ ఎన్నికల సంఘం ధరలు నిర్ణయించింది. లౌడ్ స్పీకర్‌కు రోజుకు రూ.900, జనరేటర్‌తో కూడిన డీజే సిస్టమ్‌కు 10 వేలు, ఎల్‌ఈడీ స్క్రీన్ 8/6కు అద్దె 9 వేలు, వాహనంపై ఎల్‌ఈడీ అమర్చితే 20 వేలు, వీడియోగ్రాఫర్ కెమెరాతో కలిపి 1800, డ్రోన్ కెమెరా 5 వేలు నిర్ణయించారు. మీడియం సైజ్ హైడ్రోజన్ బెలూన్‌కు 4 వేలు, వేదిక ఏర్పాటుకు 3వేలు, ఫ్లెక్సీ బ్యానర్లు 4/6 సైజు రూ.450, 6/6 బ్యానర్‌కు 700, 6/12కు 1200 రూపాయలు, 8/4 సైజు బ్యానర్‌కు 850 రూపాయలు, 8/6 సైజ్ బ్యానర్ కు 900 రూపాయలు, 8/12 సైజు బ్యానర్‌కు 1500 రూపాయలు, 10/12 సైజు బ్యానర్‌కు 2 వేలు, ఒక్కో బ్యాడ్జీకి 10, పోస్టర్లు 18/23 ఇంచులు సింగిల్ కలర్ 6, మల్టీ కలర్ 8 రూపాయలు నిర్ణయించారు. 8/12 అడుగుల హోర్డింగ్ ఏర్పాటుకు లేబర్‌తో కలిపి 8,500 రూపాయలు, కారు, జీపు వాహనాలకు డ్రైవర్‌తో కలిపి అద్దె 2 వేలు, ఇన్నోవా కారు 4 వేలు, టెంపో, ట్రక్, డీసీఎం వ్యాన్‌కు అద్దె 3,500, ట్రాక్టర్‌కు వెయ్యి, ఆడియో ద్వారా పబ్లిసిటీ కోసం 3వేలు, మూడు చక్రాల వాహ నంకు 1200 రూపాయలు, ద్విచక్ర వాహనానికి 300, మినీ బస్సు (12 సీట్ల కెపాసిటీ)కి 3,500, ఏసీ ఫంక్షన్ హాల్‌కు కుర్చీలతో 12 వేలు, నాన్‌ఏసీ ఫంక్షన్ హాల్‌కు 8 వేలు, టెంట్ సైజ్‌ను బట్టి 600 నుంచి 1500 వరకు, పెద్ద సైజ్ కార్పెట్‌కు 150, చిన్న సైజు కార్పెట్‌కు 100, వాటర్ ప్యాకెట్ ఒక రూపాయి, వాటర్ బాటిల్‌కు 20, టీకి 8, కాఫీ 10, బ్రేక్‌ఫాస్ట్‌కు 35 రూపాయలుగా నిర్ణయించారు. భోజనం 80, కూరగాయల బిర్యానీ 100, చికెన్ బిర్యానీకి 140, మటన్ బిర్యానీకి 160 ధర నిర్ణయించారు. ఇలా 133 రకాల ప్రచార సామగ్రి, ఆహా ర పదార్థాలు, శీతల పానీయాలకు ధరలు నిర్ణయిం చారు. ఈ ధరల ప్రకారమే ఎన్నికల అధికారికి బిల్లులు సమర్పించాలి. ఎన్నికలు పూర్తయిన తర్వాత కూడా గెలిచిన అభ్యర్థులతోపాటు ఓడిన అభ్యర్థులు కూడా లెక్కలు సమర్పించాల్సి ఉంటుంది. పరిమితికి మించి ఖర్చు పెట్టిన అభ్యర్థులు, మొత్తానికే ఖర్చు చూపని వారిపై నిబంధనల ప్రకారం వేటు వేయనున్నారు. జిల్లాలో 2019లో జరిగిన ఎన్నికల్లో చాలా మంది ఓటమి చెందిన అభ్యర్థులతోపాటు, గెలిచిన వాళ్లు లెక్కలు సమర్పించలేదు. వారం దరికీ నోటీసులు జారీ చేసి ఐదేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేశారు.

ఘనంగా కోజాగిరి పౌర్ణమి

సుల్తానాబాద్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): కోజాగిరి పౌర్ణమి పురస్కరించుకొని వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలోని సాంబశివ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం తెల్లవారు జాము వరకు పాయసాన్ని పార్వతీ పరమేశ్వరులకు నైవేద్యంగా సమర్పించి, చంద్ర కిరణాలు పడిన పాయసాన్ని భక్తులు స్వీకరించారు. మంగళవారం తెల్లవారుజామున నుంచి నెల రోజులపాటు కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కార్తీక జ్యోతి నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పూజారి పారువెల్ల రమేష్ శర్మ తెలిపారు. తెల్లవారు జామున నాలుగు గంటలకు రోజు స్వామివారికి అభిషేకానంతరం కార్తీక జ్యోతితో ఆలయం నుంచి పట్టణ పురవీధుల గుండా భక్తులతో కలిసి ఊరేగింపుగా పాతబజార్‌లోని శివాలయం, హనుమాన్ ఆలయాలను సందర్శించి తిరిగి సాంబ శివాలయానికి చేరుకుంటుందని వివరించారు.

పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



గాంధీపార్క్ పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ కోయశ్రీహర్ష

కోల్‌సిటీటౌన్, అక్టోబర్ 7(ఆంధ్రజ్యోతి): పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శపాఠశాల, దుర్గయ్యపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాల, గోదావరిఖనిలోని గాంధీపార్క్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ శ్రీహర్ష సందర్శించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన కాంపౌండ్ వాల్, భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఆదేశించారు. ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన వస్తువుల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని పంచాయతీ అధికారులకు కలెక్టర్ సూచించారు. దుర్గయ్యపల్లి, గాంధీ పార్క్ పాఠశాల అభివృద్ధికి అందించిన ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. కలెక్టర్ వెంట డీఈ అప్పల్‌నాయుడు, ఏఈ నరేష్, అధికారులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ధర్మారం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మంత్రి అడ్లూరిపై పొన్నం చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేదంటే మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి హెచ్చరించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్‌తో పాటు పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. సహచర మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. మంత్రి అడ్లూరి కాంగ్రెస్ కార్యకర్త స్థాయి నుంచి పార్టీ కోసం కష్టపడుతూ అంచలంచెలుగా ఎదిగారని గుర్తుచేశారు. పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని, లేదంటె రాష్ట్ర వ్యాప్తం గా నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఖిలావనపర్తి దేవస్థాన చైర్మన్ సంతోష్, పాలకుర్తి రాజేశం, మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నర్సింహులు, మెడవేని తిరుపతి, మల్లయ్య, గంధం మల్లయ్య, దేవి లావణ్య, కరబె వేణు, సుమన్ పాల్గొన్నారు.

మంత్రి పొన్నంపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

కోల్‌సిటీటౌన్, అక్టోబర్ 7(ఆంధ్రజ్యోతి): మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌పై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు మంగళవారం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. సహచర మంత్రిని దూషించడం సరికాదని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. కమిషన్‌ను కలిసి వారిలో బొంకూరి మధు, కొంకటి లక్ష్మణ్, మైన రాజేష్ ఉన్నారు.

ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి

కమాన్‌పూర్, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బీఆర్ఎస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గుండారం, కమాన్‌పూర్, జూలపల్లి, పెంచికల్‌పేట, సిద్దిపల్లి గ్రామాల్లో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు పలువురు నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ఓటు కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని వారు కోరారు. 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ బండారం బయటపెడుతామని వారు అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళా మండల అధ్యక్షుడు పొన్నం రాజేశ్వరి, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, మాజీ ఏఎంసీ వైస్‌చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, ఆదివరాహ స్వామి డైరెక్టర్ భూపెల్లి జ్యోతి, నాయకులు ఆకుల గట్టయ్య, రాచకొండ లక్ష్మిరవి, పోలుదాసరి సాయికుమార్, జాబు సతీష్, కొండ వెంకటేష్, పాల్గొన్నారు.

న్యాయమూర్తిపై దాడి సరికాదు

కళ్యాణ్‌నగర్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని ఖండిస్తున్నట్లు మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు జూపాక వెంకటి, గొర్రె రమేష్ అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితులపై సనాతన ధర్మం పేరుతో చిన్న చూపు చూస్తున్నారన్నారు. దళితులపై దాడులు చేస్తూ అహంకారంగా వ్యవహరించడం సరైంది కాదని, దాడి చేసిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు ఆసంపల్లి రవి, దూడపాక లింగస్వామి, పులిపాక ప్రవీణ్, రాజ్‌కుమార్, కాదాసి శేఖర్, విక్రమ్‌సింగ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్, (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడిని ఖండిస్తూ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మీరాజం, భూసారపు బాలకిషన్ ప్రసాద్, శ్రీనివాసరావు, రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, పాల్గొన్నారు.

పెద్దపల్లిటౌన్, (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడిని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరికిళ్ల రాజనర్సయ్య ఖండించారు. ఈ దాడి దేశ న్యాయ చరిత్రలో ఒక చీకటి రోజన్నారు. దాడికి యత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లిటౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 5వ మహాసభలు అక్టోబర్ 14, 15 తేదీల్లో రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్‌లో జరుగుతాయని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి తెలిపారు. పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ మహా సభలకు పెద్ద ఎత్తున ఉద్యోగులు, కార్మికులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. మహాసభల్లో భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకుంటారని, మున్సిపల్ కార్మికుల పర్మినెంట్, కనీస వేతనం సాధన పోరాటాలకు కార్యాచరణ చేస్తారన్నారు. మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటస్వామి, పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొంకూరి సాగర్, మద్దెల రాజయ్య, బొంకూరి శంకర్, గుండేటి లక్ష్మి, దేవమ్మ, ఆరేపల్లి ప్రమీల, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కుమరంభీంకు ఘన నివాళి

మంథని, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): నిజాం సర్కార్‌పై సాయుధ పోరు సాగించిన గిరిజన విప్లవ వీరుడు కుమరంభీం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం నివాళులర్పించారు. మంత్రి శ్రీధర్‌బాబు క్యాంపు ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నివాసంలో భీం చిత్రపటానికి నివాళులర్పించారు. హక్కుల సాధన కోసం భీం స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

ఓదెల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపునకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మండలంలో బీజేపీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించాలని కోరారు. తీర్థాల కుమారస్వామి, సారంగం, రామినేని రాజేంద్రప్రసాద్, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆది సతీష్, బోడకుంట సతీష్, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్‌ల స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవాలని బీజేపీ ప్రభారి నారాయణ అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆదేశాల మేరకు అన్ని స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించాలన్నారు. జనార్దన్ రెడ్డి, నిర్మల, చల్ల చంద్రమౌళి, శ్రీనివాస్, పురుషోత్తమ అనిల్, పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు స్కానర్ల అందజేత



వీధి వ్యాపారులకు స్కానర్లు అందించిన అధికారులు

సుల్తానాబాద్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వీధి వ్యాపారులకు డిజిటల్ లావాదేవీల కోసం పోస్టాఫీస్ జారీ చేసిన క్యూఆర్ కోడ్ స్కానర్లను మున్సిపల్ కమిషనర్ రమేష్ అందజేశారు. మంగళవారం బల్దియా కార్యాలయంలో లోక కళ్యాణ్ మేళా నిర్వహించారు. ఇందులో భాగంగా కమిషనర్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పొందడంలో పోస్టాఫీస్ సేవలను ఉప యోగించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాంక్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ పేమెంట్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న అకౌంట్, జీవన జ్యోతిబీమా, ప్రమాద బీమా, డిజిటల్ లావాదేవీలు వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ మేనేజర్ అలీమొద్దిన్, క్రాంతికుమార్, మెప్మా సీఓ స్వరూప, ఆర్‌పీలు, మహిళలు, పోస్టల్ సిబ్బంది శ్రీకాంత్, మౌనిక, తిరుపతి, పాల్గొన్నారు.

వీధి వ్యాపారులను నమోదు చేయాలి

కోల్‌సిటీ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పీఎం స్వనిధి పథకం ప్రయోజనాలు పొందేందుకు వీధి వ్యాపారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ అన్నారు. మెప్మా సీఓలు, ఆర్‌పీలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ చిరు వ్యాపారుల కోసం అమలు చేస్తున్న పీఎం స్వనిధి పథకంలో అర్హులు లబ్ధిపొందేలా అవగాహన కల్పించాలన్నారు. మొదటి విడతలో రూ.10వేలు, రెండో విడత రూ.20 వేలు, మూడవ విడతలో రూ.50వేల రుణం పొందడా నికి అవకాశం ఉంటుందన్నారు. మెప్మా టీఎంసీ మౌని క, సీఓలుఊర్మిళ, శ్వేత, ప్రియదర్శిని, శమంత పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

కమాన్‌పూర్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము డిమాండ్ చేశారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వారు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం ఎవరు ఎంతో వారికి అంత వాటా కేటాయించడం న్యాయమైన పద్ధతిగా పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంటూ ప్రకటించి, మళ్లీ కుంటిసాకులు చెబుతుందని విమర్శించారు. తోట రాజ్ కుమార్, జంగపల్లి అజయ్, మల్లారం అరుణ్ కుమార్, కాస రవి, అజయ్, అనవేన సదయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

కళ్యాణ్‌నగర్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమని గవర్నర్ కోదండరాం అన్నారు. మంగళవారం ఓల్డ్ అశోక థియేటర్ వద్ద మీల్స్ ఆన్ వీల్స్ సారథ్యంలో 737రోజులుగా పేదలకు అల్పాహారాన్ని అందించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణతో కలిసి కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఎల్లప్ప, సారయ్య, రామస్వామి, రాజు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

కోల్‌సిటీ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): రామాయణ మహా కావ్య రచయిత వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం వాల్మీకి చిత్రపటానికి కమిషనర్ అరుణశ్రీ పూలమాల వేసి నివాళులర్పించారు. అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ఉమామహేశ్వర్‌రావు, అకౌంట్స్ ఆఫీసర్ రాజు, ఏసీపీ శ్రీహరి, రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు, ఏఈ తేజస్విని, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా టీఎంసీ మౌనిక పాల్గొన్నారు.

సుల్తానాబాద్, (ఆంధ్రజ్యోతి): వాల్మీకి మహర్షి జయంతిని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. కమిషనర్ తిప్పరాజు రమేష్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఎలిగేడు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వాల్మీకి జయంతి వేడుకలను బోయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, మహిళలు మంగళహారతులతో తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు ముత్యాల మల్లేశం, మాజీ అధ్యక్షుడు బుకాల సారయ్య, ఉపాధ్యక్షుడు బోగ శ్రీనివాస్, నరేష్, కోశాధికారి బలంతుల ఎల్లప్ప, సభ్యులు తిరుపతి, సప్పల సురేష్, బోగే సత్తి, బుకాల శ్రీకాంత్, పాల్గొన్నారు.

ఓదెల, (ఆంధ్రజ్యోతి): రామాయణం అందించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఓదెలలో బోయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యాలయాలలో వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పించారు. బోయ కుల సంఘం అధ్యక్షుడు బోగే సదానందం, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఆలయ మాజీ ధర్మకర్త సతీష్, శంకర్, మీనుగు రమేష్, కుమార్, రాజు పాల్గొన్నారు.

డబ్బుల కోసం క్వారీ వద్ద నిరసన

మంథని, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ముత్తారం మండలంలోని జిల్లల్లపల్లి శివారులోని ఇసుక క్వారీ వద్ద తనకు రావాల్సిన డబ్బుల కోసం రెండు రోజులుగా ఆందోళన చేస్తున్నట్లు బాధితుడు ప్రేమ్‌కుమార్ మంగళవారం తెలిపారు. క్వారీ యాజమానులు తనకు చెల్లించాల్సిన రూ.17 లక్షలు ఇవ్వకుండా 6 నెలలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు. తనకు డబ్బులు ఇచ్చే వరకు ఆమరణ దీక్ష చేస్తానని తెలిపారు. పోలీసులు జోక్యం చేసుకొని మాట్లాడుతున్నట్లు సమాచారం.

యువకుడి నేత్రాలు దానం


మంథనిరూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ధర్మారం గ్రామానికి చెందిన అక్కపాక గణేష్ మృతి చెందగా అతని కుటుంబ సభ్యుల అతని నేత్రాలను మంగళవారం దానంచేశారు. హైదరాబాద్‌లోని రమణ్య ఇంటర్నేషనల్‌లో ఐ బ్యాంక్‌లో మృతుడు గణేష్ నేత్రాలను దానం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బాల్‌బాడ్మింటన్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్‌వోటూజీఎం

రామగిరి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీ రాణిరుద్రమాదేవి క్రీడా ప్రాంగణంలో మంగళవారం డిపార్ట్‌మెంటల్ స్థాయి బాల్‌బాడ్మింటన్ పోటీలు ప్రారంభించారు. ఎస్‌వోటూజీఎం రామ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో పరిచయ కార్యక్రమాన్ని చేపట్టారు. ఓసిపి-1, 2, ఏఎల్‌పి, క్రీడాకారుల మధ్య ఇంటర్ డిపార్ట్‌మెంట్ పోటీలు జరగనున్నాయి. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కె.వి.ఎన్ రెడ్డి, కోటరవీందర్‌రెడ్డి, పర్సనల్ అధికారి సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఆర్జీ-2లో క్వార్టర్ల కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): సెక్టార్-3 కాలనీలో ఉద్యోగులకు క్వార్టర్‌లను కేటాయించేందుకు మంగళవారం సీఈఆర్ క్లబ్‌లో అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. జీడీకే 11 ఇంక్లయిన్, ఓసీపీ-1తో పాటు ఆర్జీ-2 ఏరియాలో పని చేస్తున్న ఉద్యోగుల్లో క్వార్టర్‌ల కోసం 149 మంది దరఖాస్తు చేసుకోగా కౌన్సెలింగ్‌కు 74 మంది హాజరయ్యారు. వీరిలో 53 మందికి అధికారులు క్వార్టర్‌లను కేటాయించారు. ఈ కౌన్సెలింగ్‌లో డీజీఎం పర్సనల్ అరవిందరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్‌కుమార్, ఎస్టేట్స్ ఆఫీసర్ సునీత, డీవైపీఎం వేణుగోపాల్, సివిల్ ఈఈ ప్రతాపగిరి రాజు, ఎస్ఎస్ఓ షరీఫ్ మహమ్మద్ పాల్గొన్నారు.

జీఎం కార్యాలయాల్లో వాల్మీకి జయంతి

రామగిరి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని జీఎం కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం జరుపుకున్నారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారని అందుకు ఉదాహరణే వాల్మీకిగా జీఎం పేర్కొన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎంఆర్‌సీ రెడ్డి, కోటరవీందర్‌రెడ్డి, అధికారులు నారాయణ, సత్యనారాయణ, రాజేంద్రకుమార్, సుదర్శనం, రాజారెడ్డి, సురేఖ, రాజేశ్వరి పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్, ఎంపీడీవో కార్యా లయాల్లో వాల్మీకి జయంతి జరుపుకున్నారు. తహసీల్దార్ సుమన్, ఎంపీడీవో కార్యాలయంలో శైలజారాణి, ఎంపీవో ఉమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, (ఆంధ్రజ్యోతి): ఆర్జీ-2 ఏరియాలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతిని యాజమాన్యం నిర్వహించింది. జీఎం ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో జీఎం బండి వెంకటయ్య వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేశారు. సామాన్యుడు మహర్షిగా మారి రామాయణం వంటి పురాణాన్ని అందించడం గొప్ప విషయమని జీఎం అన్నారు. ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ రవీందర్, డీజీఎం పర్సనల్ అరవిందరావు, అధికారులు మురళీకృష్ణ, వెంకటరామచంద్ర, ధనుంజయ, వేణుగోపాల్, సాధన్, సునీత పాల్గొన్నారు.

గోదావరిఖని, (ఆంధ్రజ్యోతి): ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. జీఎం లలిత్ కుమార్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ మహానుభావుల సాంగత్యంలో పరివర్తన చెంది తపస్సు చేసి గొప్ప మహానుభావుడుగా మారి శ్రీమద్రామాయణ కావ్యాన్ని రాశాడని తెలిపారు. ఎస్‌ఓటూ జీఎం చంద్రశేఖర్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి, ఏరియా ఇంజనీర్ రాంమోహన్, మోహన్ రావు, సీనియర్ పీఓలు హన్మంతరావు, శ్రావణ్ కుమార్, ఏఐటీయూసీ జీఎం ఆఫీస్ ఇన్‌చార్జి రాజు పాల్గొన్నారు.